## ‘సీపీఆర్’పై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న 108 సిబ్బంది

**రాయదుర్గం:** గుండె కొట్టుకోవడం ఆగిపోయినా లేదా సాధారణంగా శ్వాస తీసుకోని వ్యక్తికి అత్యవసర చికిత్స ‘సీపీఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్)పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాయదుర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు తాజ్‌బాబు ఆధ్వర్యంలో 108 సిబ్బంది డెమో ద్వారా విద్యార్థులకు సీపీఆర్ ఎలా చేయాలో చూపించడంతో బాటు వారి చేత చేయించారు . కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 11 మందికి జరిమానా

**పటాన్‌చెరు టౌన్:** డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.... గురువారం నిర్వహించిన డ్రైవ్‌లో 11 మందిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహనదారులను శుక్రవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా 11 మందికి రూ. వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

## నేటి బంద్‌కు సంపూర్ణ మద్దతు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి:** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయింపు నిర్ణయానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని, శనివారం నిర్వహించే బీసీ సంఘాల ఐక్యవేదిక బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. రిజర్వేషన్ల కల్పన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దశ, దిశలేని తొందరపాటు నిర్ణయాలు తీసుకుని ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని పార్టీలతో అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం వద్దకు వెళ్లి రిజర్వేషన్లను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. బంద్‌లో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ‘దీపావళి’ సందడి షురూ..

దీపావళి సందడి ఆరంభమైంది. మట్టి ప్రమిదలు, ఇతర పూజా సామగ్రి క్రయవిక్రయాలకు మార్కెట్లు సిద్ధమయ్యాయి. రోడ్ల వెంబడి ఏర్పాటు చేసిన ప్రమిదల దుకాణాల వద్ద సందడి నెలకొంది. ప్రధానంగా లక్ష్మీ పూజ సామగ్రి.. పూలు, బొమ్మలు, గుమ్మడికాయలు కొనుగోలు చేస్తున్నారు. వస్త్ర దుకాణాలు, స్వీట్‌హౌజ్‌ల వద్ద రద్దీ కనపడుతోంది.

– శేరిలింగంపల్లి







తారానగర్ మార్కెట్‌లో మట్టి ప్రమిదల అమ్మకాలు





తారానగర్ మార్కెట్‌లో..

## నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి

**గచ్చిబౌలి:** సీసీరోడ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అధికారులకు సూచించారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశంగౌడ్, నాయకులు రవీందర్‌గౌడ్, జగన్మోహన్‌రెడ్డి, క్రాంతికిరణ్, నాగరాజు, నర్సింగ్‌రావు, మోహన్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.



శ్రీరామ్‌నగర్ కాలనీలో సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్



## ఆల్ ప్రజెంట్ చిత్ర ప్రదర్శన

**మాదాపూర్:** మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో శుక్రవారం ఆల్ ప్రజెంట్ పేరిట ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనలో కళాకారుడు రాయ్‌వర్గీస్ వేసిన 20 చిత్రాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ఈనెల 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సందర్శకులకు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చందానగర్:** మాతృశ్రీనగర్, హఫీజ్‌పేట్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.

- ఎస్‌బీఐ ఫీడర్ పరిధిలో.. ఉదయం 9.00 నుంచి 10.00 గంట వరకు మాతృశ్రీనగర్ కొంతభాగం, ఎస్‌బీఐ బ్యాంక్ ఏరియా, మాధవనగర్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.
- టెంపుల్ పార్కు ఫీడర్ పరిధిలో ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు మాతృశ్రీ నగర్ కొంతభాగం, టెంపుల్ పార్కు, డీఏసీ స్కూల్ ఏరియాలలో..
- నందినగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మాధవనగర్, అంబేద్కర్‌నగర్, నందినగర్, సాయిరంగ థియేటర్, రాజారాం కాలనీ ఏరియాలలో..
- హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఓల్డ్ హఫీజ్‌పేట్, సాయినగర్, యూత్‌కాలనీ, జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం, దేవి హోమ్స్ ఏరియాలలో ..

**వేమనకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో...**

- శంకర్‌నగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు గౌతమీనగర్, వార్డు కార్యాలయం, శిల్పా ఎన్‌క్లేవ్, బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఏరియాలలో..
- సురక్ష ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు సురక్షా ఎన్‌క్లేవ్, సత్య ఎన్‌క్లేవ్, రాజేందర్‌రెడ్డి నగర్ కాలనీ, సురక్షాహిల్స్, విద్యానగర్, అపర్ణ హెచ్‌టీ సర్వీస్, శుభోదయ ఎన్‌క్లేవ్ ఏరియాలలో..

**హఫీజ్‌పేట్ సబ్ స్టేషన్ పరిధిలో...**

- ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, బీహెచ్ఈఎల్ హెచ్ఐజీ ఉషోదయ కాలనీ, మైత్రీనగర్ ఫేజ్ 1 ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ దీప్తి తెలిపారు.
- ప్రేమ్‌నగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 వరకు ప్రేమ్‌నగర్, న్యూ హఫీజ్‌పేట్ ఏరియాలలో ..
- మార్కెట్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 వరకు శిల్పా గార్డెన్, వెంకటేశ్వర లేఅవుట్, ప్రేమ్ నగర్ బి బ్లాక్ ఏరియాలలో విద్యుత్ ఉండదన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**పటాన్‌చెరు:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అమీన్‌పూర్ , రామచంద్రాపురం, గుమ్మడిదల, జిన్నారం, పటాన్‌చెరు రెవెన్యూ మండలాల పరిధిలోని 105 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఒక కోటి 5 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్‌గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, ప్రమోద్‌గౌడ్, ఐలేష్, బండి శంకర్, వెంకటేష్, షేక్ హుస్సేన్, శివా రెడ్డి, ఆయా మండలాల తహసీల్దార్లు, నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే

# డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం



కేఎంఆర్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

**గచ్చిబౌలి:** డ్రైనేజీ సమస్యను త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలోని మసీదుబండ కేఎంఆర్ ఎస్టేట్ కాలనీలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎంఆర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీలో ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. అవసరమున్న చోట మ్యాన్‌హోల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

**మహాపాదయాత్ర ప్రారంభం**

**రాయదుర్గం:** శబరిమల మహాపాదయాత్ర ప్రారంభమైంది. గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లిలోని రంగనాథస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు రంగనాథస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటిశ్రీకాంత్, రఘునాథ్‌రెడ్డి నాయకులు శ్రీనివాస్‌యాదవ్, నాగరాజు,శ్రీరామ్‌నాయక్, అయ్యప్పభక్తులు, కుటుంబసభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



అయ్యప్ప భక్తులతో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, శ్రీకాంత్

## తహశీల్దార్‌కు వినతి

**శేరిలింగంపల్లి:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసిన న్యాయవాది రాకేష్‌కిషోర్‌పై సుమోటాగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఆర్‌పీఎస్ శేరిలింగంపల్లి నాయకులు తహశీల్దార్‌ను కలిసి ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు రమేష్, ప్రేమ్‌కుమార్, జగపతి అంజయ్య, వరలక్ష్మీ, మదన్, శేఖర్ పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు